క్లుప్తంగా

బ్రహ్మోత్సవాల పోస్టర్ల విడుదల

వజ్రకరూరు: మండలంలోని జరుట్లరాంపురం రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికలను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసులు, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి గురువారం విడుదల చేశారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పరిశీలకుడిని గ్రామస్తులు ఆహ్వానించారు. ఈనెల 18 నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో జరుట్ల రామలిం గే శ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామాంజనేయులు, ఎంపీపీ రమావత్ దేవి, సర్పంచులు కమలమ్మ, శివాజీనాయక్, నాయకుడు హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రదర్శన

రాయదుర్గంటౌన్: స్థానిక ఓంశాంతి ఈశ్వరీయ విశ్వ విద్యాలయ సేవా కేంద్రం ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ద్వాదశ జ్యోతిర్లింగాలను ప్రదర్శించారు. ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి జ్యోతిర్లింగాలను దర్శించుకుని పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ విశ్వశాంతి కోసం ఓంశాంతి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. జ్యోతిర్లింగాల ప్రదర్శన కార్యక్రమం ఈ నెల 19వ తేదీ వరకూ జరుగుతుందని విశ్వ విద్యాలయ సంచాలకురాలు యోగీశ్వరి తెలిపారు.

రాయల యువసేన కమిటీ ఎన్నిక

రాయదుర్గంటౌన్: రాయదుర్గం బలిజ సంఘం ఆధ్వర్యంలో గురువారం రాయల యువసేన నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బలిజ సంఘం కల్యాణ మంటపంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో కమిటీ కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా జి. వెంకటస్వామినాయుడు, ఉపాధ్యక్షుడిగా పూజారి వెంకటేశులు, ప్రధాన కార్యదర్శిగా పగడాల కేశవ, ఉప కార్యదర్శిగా గాజుల రమేష్, కోశాధికారి తిప్పేస్వామితోపాటు ఏడుగురు కార్యవర్గ సభ్యులు, ఏడుగురు గౌరవసలహాదారులుగా ఎన్నుకున్నారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన వేముల దుర్గాప్రసాద్ సొంత ఖర్చులతో సరస్వతీదేవి విగ్రహాన్ని పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఆ విగ్రహాన్ని గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆవిష్కరించారు. అనంతరం సరస్వతి దేవి విగ్రహానికి ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అశ్వర్థ కల్యాణ మహోత్సవం

కూడేరు: మండల కేంద్రంలోని షిర్డీసాయి బాబా ఆలయంలో గురువారం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ అశ్వర్థ కల్యాణ మహోత్సవం నిర్వహించారు. రావి, వేప చెట్టుకు కల్యాణం జరిపిస్తే ప్రజలకు మంచి జరుగుతుందని వేదపండితులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


శుభకార్యం

బెళుగుప్ప: మండల కేంద్రంలోని వేంకటేశ్వర కల్యాణమంటపంలో గురువారం బెళుగుప్ప తండా వైఎస్సార్‌సీపీ నాయకుడు తిప్పేస్వామి, ఉరవకొండ మార్కెట్‌యార్డు డైరెక్టర్ జానకిబాయి కుమారుడు యువరాజ్‌–చిట్టీ వివాహానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి హాజరై వధూవరును ఆశ్వీదించారు. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి సతీమణి ఉమాదేవి, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ గ్రామంలో జెడ్పీటీసీ సభ్యురాలు నీలవేణి కూతురు దివ్య–మంజునాథ్ వివాహ వేడుకల్లో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, మండల కన్వీనర్ ఈశ్వర రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ముల్లంగి నారాయణస్వామి, ఎంసీహెచ్ రాజ్ కుమార్, లోకేష్, సత్యన్న, వెంకటాక్షిపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: స్థానిక టీటీడీ కల్యాణమండపంలో గురువారం పందికుంట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు దొడ్డి శ్రీనివాసులు కుమారుడు రంజిత్‌యాదవ్–దాక్షాయణి వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

గాయపడిన అనిమేటర్ మృతి


రుద్రప్ప(ఫైల్)

బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని ఎరడికెర గ్రామానికి చెందిన యానిమేటర్ జి. రుద్రప్ప (42) చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. మలగూరు లో చదువుతున్న కుమారుడిని చూడటానికి వెళ్లి తిరుగుప్రయాణంలో ఆదివారం సాయంత్రం కర్ణాటకలోని పావగాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. బంధువులు మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించగా గురువారం మృతి చెందాడు. అతడికి భార్య నీలవతి, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం

- మార్చి 18 నుంచి 'జగనన్నే మా భవిష్యత్' క్యాంపెయిన్
- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య


విడపనకల్లు: స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య


వజ్రకరూరు: మాట్లాడుతున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి. చిత్రంలో నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసులు

విడపనకల్లు/వజ్రకరూరు: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, యువనేత ప్రణయ్‌రెడ్డి సూచించారు. గురువారం విడపనకల్లు మండల కేంద్రంలోని సినిమాహాల్లో జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి అధ్యక్షతన మండలంలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వారు భవిష్యత్‌లో పార్టీపరంగా కన్వీనర్లు, గృహసారథులు చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. వారు మాట్లాడుతూ మార్చి18 నుంచి 26వ తేదీ వరకూ 'జగనన్నే మా భవిష్యత్' నినాదంతో కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి గత ప్రభుత్వానికి, జగన్ ప్రభుత్వానికి తేడాను అర్థమయ్యేలా వివరించాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన ప్రకారం 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 175 అసెంబ్లీ స్థానాలు రావడం ఖాయన్నారు. 98.5 శాతం హామీలను అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక చంద్రబాబు ప్రభుత్వం, సీఎంపై బురద జల్లుతున్నారన్నారు. అనంతరం 'జగనన్నే మా భవిష్యత్' స్టిక్కర్లను నాయకులు ఆవిష్కరించారు.

పయ్యావుల కేశవ్‌ను శాశ్వతంగా ఇంటికి పంపుదాం

ఉరవకొండ నియోజకవర్గ ప్రజలు పయ్యావుల కేశవ్‌కు నాలుగు దఫాలు ఎమ్మెల్యేగా చేసినా.. ప్రజలు కష్టాలను ఏనాడూ పట్టించు కోలేదని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి దుయ్యబట్టారు. కేశవ్ మాదిరిగా దోపిడీలు, దొంగతనాలు, పేకాట స్థావరాలు నిర్వహించడం లేదన్నారు. గెలిచినా, ఓడినా నిరంత రం ప్రజాక్షేత్రంలో ఉంటానన్నారు.ప్రజల సమస్యలను పట్టించుకోని పార్ట్ టైం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను 2024లో శాశ్వతంగా ఇంటికి పంపుదామని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసన్న, ఎంపీపీ కరణం పుష్పావతి, వైస్ ఎంపీపీ మోదుపల్లి సునీతారాణి, జెడ్పీటీసీ హనుమంతు, వైఎస్సార్‌సీపీ అధికారి ప్రతినిధి వీరన్న, మాజీ సర్పంచ్ భీంరెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, ఎస్సీసెల్ జిల్లా నాయకుడు బి.సుంకన్న, విడపనకల్లు, పెద్ద కొట్టాలపల్లి సొసైటీ చైర్మన్లు బోయ శ్రీరాములు, నరేంద్రరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ కురుబ రమేష్, నాయకులు హంపయ్య, గాజుల చిన్నవెంకటేశులు, దేశాయ్ సిద్దార్థ, డిష్ వెంకటేశులు, ప్యాపిలి నాగరాజు, కురుబ గిరిబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తెచ్చుకోవాలి

ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తెచ్చుకోవాల్సిన ఆద్యత అందరిపై ఉందని, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు, చిత్తూరు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వజ్రకరూరు మండల కేంద్రంలోని రాజశేఖర్ రెడ్డి జిన్నాలో వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి రాచన్నగౌడ్ అధ్యక్షతన గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లతో మా నమ్మకం నువ్వే జగనన్న–మా భవిష్యత్తు మీరే జగనన్న వర్క్‌షాప్ ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచిచేశాం అని చెప్పే సత్తా వైఎస్సార్‌సీపీకి మాత్రమే ఉందన్నారు. మూడున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉరవకొండ నియోజకవర్గానికి వివిధ పథకాల ద్వారా రూ.1,700 కోట్లు మంజూరు చేశారన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని గెలిపించి సీఎం జగనన్నకు అండగా నిలవాలని కోరారు. నియోజకవర్గ పరిశీలకుడు మాట్లాడుతూ వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ తెలుగుదేశపార్టీ అని అన్నారు. లోకేష్ చేపట్టిన పాదయాత్రకు ప్రజలనుంచి స్పందన కరువైందన్నారు. ప్రణయ్‌కుమార్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే నియోజకవర్గ దశ దిశను మారుస్తామన్నారు. అనంతరం స్టిక్కర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సీపీ వీరన్న, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ రమావత్ దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, సర్పంచు మోనాలిసా, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి వశికెర రమేష్, ఎంఎల్‌ఓ తేజేశ్వర రెడ్డి, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్, పీఏసీఎస్ చైర్మన్ సుదీర్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు డిష్ సురేష్, మండల కార్యదర్శి నల్లబోతుల రాజు, బూత్‌స్థాయి అధ్యక్షుడు ఓబుళేసు, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాకెట్లబాబు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల పాదయాత్రికులకు అన్నదానం


శ్రీశైలం వెళుతున్న వారికి వెంకటాపురం–శ్రీశైలం మధ్యమార్గంలోని ఫారెస్ట్‌లో అన్నదానం నిర్వహిస్తున్న రాయదుర్గం వాసులు

రాయదుర్గంటౌన్: శ్రీశైల మహా క్షేత్రంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కాలినడకన వెళ్లే యాత్రికులకు రాయదుర్గానికి చెందిన మిత్రబృందం దాదాపు 12 ఏళ్ల నుంచి ఐదు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఏటాలాగే వెంకటాపురం–శ్రీశైలం మార్గమధ్య ఫారెస్ట్‌లో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఓ లారీలో ఐదు రోజుల పాటు అన్నదానానికి అవసరమైన అన్ని రకాల సరుకులు తీసుకెళ్లి అక్కడే వంట చేస్తూ ఉదయం నుంచి రాత్రి వరకూ పాదయాత్రగా వెళ్లే భక్తులు, మాలధారులకు అన్నదానం చేయనున్నారు. ఈ నెల 18 వరకూ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని నేత్రపల్లి కాంతారెడ్డి తెలిపారు. రాయదుర్గం నుంచి మధుసూదన్‌రెడ్డి, మల్లికార్జున, ఏపీఎస్ ప్రసాద్, రామకృష్ణారెడ్డి, గౌడ, ఆంజనేయులు, కుమార్, పరమేష్, మోపూరి వెంకటేశులు తదితరులు వెళ్లి అన్నదాన సేవ చేస్తున్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి


రాయంపల్లి లేఅవుట్‌కు వేస్తున్న అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ

ఉరవకొండ: పట్టణంలోని రాయంపల్లి వద్ద వైఎస్ జగనన్న లేఅవుట్‌కు వెళ్లేందుకు అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడీ కేశవనాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాయంపల్లి జగనన్న కాలనీకి గృహ నిర్మాణ శాఖ ద్వారా రూ.29 లక్షల వ్యయంతో మంజూరైన అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలసి పీడీ పరిశీలించారు. పీడీ మాట్లాడుతూ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. రోడ్డు పూర్తయితే గృహ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ హనుమప్ప, ఏఈలు గోపి, గోవర్ధన్ పాల్గొన్నారు.

మహా శివరాత్రికి .. శైవక్షేత్రాల ముస్తాబు


రాయదుర్గం: ఉత్సవాలకు సిద్ధవుతున్న భక్త మార్కండేయస్వామి ఆలయం


కళ్యాణదుర్గం: శివరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్న భవానీ శంకరాలయం

రాయదుర్గం: మహాశివరాత్రికి శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. పట్టణంలోని ప్రసిద్ధి చెందిన భక్త మార్కండేయ, నీలకంఠేశ్వర, జంబుకేశ్వర, వీరభద్రేశ్వర, నందీశ్వర ఆలయాల్లో శివరాత్రి ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. భక్తుల రద్దీ దృష్ట్యా బారికేడ్లు ఏర్పాటు చేసేలా అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు చర్యలు చేపట్టారు. బీటీపీ ప్రధాన రహదారిలోని శివాలయం వద్ద రెండు రోజుల ముందే సందడి వాతావరణం నెలకొంది. అలాగే పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఓం శాంతి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పూజా కార్యక్రమాలకు భారీ ఏర్పాట్లు చేశారు. రాయదుర్గం నియోజకవర్గంలోని డి హీరేహాళ్, గుమ్మఘట్ట, కణేకల్లు, బొమ్మనహాళ్, రాయదుర్గం మండలాల్లోని ప్రసిద్ధి చెందిన పలు పుణ్యక్షేత్రాలు జాగారణ ఏర్పాట్లకు సిద్ధమయ్యాయి.

కళ్యాణదుర్గం: శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని శైవ క్షేత్రాలు ముస్తాబయ్యాయి. రెండు రోజుల పాటు శివరాత్రి ఉత్సవాలను నిర్వహించేందుకు ఆయా ఆలయాల నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక కోట వీధిలోని భవానీ శంకరాలయంలో శనివారం ఉదయం 7.30 గంటలకు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, 10.30 గంటలకు శివపార్వతుల కల్యాణోత్సవం, మహన్యాస ఏకాదశ వార రుద్రాభిషేకం, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వైభవంగా కృష్ణదేవరాయల జయంతి

రాయదుర్గంటౌన్: పట్టణంలో గురువారం శ్రీకృష్ణ దేవరాయల జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. పాతబస్టాండ్ వద్ద రాణీఛత్రంలో ఉన్న శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అలాగే ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని భంభంస్వామి లేఅవుట్ వద్ద ఉన్న బలిజ సంఘం కల్యాణ మంటపంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ బలిజ సోదరులు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు రామాంజనేయులు, ఇల్లూరి శ్రీనివాసులు, కొండడ సత్యనారాయణ, జకాతి కిష్ట తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని జీడిపల్లిలో శ్రీకృష్ణ దేవరాయ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. బలిజసంఘం నాయకులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయ చిత్రపటానికి పూల మాల వేసి ఊరేగించారు. అనంతరం బలిజ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విశ్వేశ్వరరెడ్డి సహకారంతో సొసైటీ అభివృద్ధి

విడపనకల్లు: ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి సహకారంతో విడపనకల్లు ఎఫ్ఎసీఎస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని సొసైటీ చైర్మన్ బోయ శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన రైతులతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కూడా వందలాది మంది రైతులకు వివిధ రకాలు రుణాలను ఇప్పించామన్నారు. పాల్తూరు ఎరువుల విక్రయ కేంద్రం నుంచి దాదాపు రూ.2 కోట్ల విలువ చేసే ఎరువులను రైతులకు అందించామన్నారు. గతంలో సొసైటీలో సీఈఓగా పని చేసిన నారాయణస్వామి రూ.72 లక్షలకు పైగా అక్రమాలకు పాల్పడ్డారని గత నెలలో జిల్లా పర్యటనకు వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌కు వినతి పత్రం అందించి విచారణ చేయాలని కోరామన్నారు. విచారణ చేస్తే అవినీతి, అక్రమాలు ఎక్కడ బయట పడతాయోనని దిక్కుతోచక మాజీ సీఈఓ కొంత మంది అనుకూలంగా ఉన్న వ్యక్తులతో నాపై లేని పోని నిందలు వేస్తూ బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. నాపైన ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తానన్నారు. కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే నాగేపల్లి అభివృద్ధి


మాట్లాడుతున్న సర్పంచు, ఎంపీటీసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు

కణేకల్లు: జగనన్న పాలనలోనే నాగేపల్లి అభివృద్ధి చెందిందని సర్పంచు ఫణీంద్రగౌడ్, ఎంపీటీసీ జయరాం, కోకుర్తి సర్పంచు భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మారెన్న, నాయకులు సొల్లాపురం భాస్కర్‌రెడ్డి అన్నారు. కణేకల్లులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాగేపల్లికి రోడ్డు లేక పోవడంతో రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి స్పందించి సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.43 లక్షలు మంజూరు చేయించారన్నారు. ఇటీవలే ఈ పనులు పూర్తి కాగా... టీడీపీ హయాంలో అప్పటి మంత్రి కాలవ శ్రీనివాసులు నిధులు మంజూరు చేశారని టీడీపీ నాయకులు చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. కాలవ నిధులు మంజూరు చేయించి ఉంటే అప్పుడే ఎందుకు రోడ్డు నిర్మించలేదని వారు ప్రశ్నించారు. నాగేపల్లి నుంచి ఎన్.హనుమాపురం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి విప్ కాపు రూ.1.25 కోట్లు మంజూరు చేశారన్నారు. తొలి దశలో గ్రావెల్‌తో అప్రోచ్ రోడ్డు నిర్మాణం పూర్తయ్యిందన్నారు. త్వరలో బీటీ రోడ్డు (తారు) వేయనున్నట్లు వారు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌హన్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పల్లె ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తుంటే ఓర్వలేని టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన పనులను కూడా మేమే చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అలాగే పవిత్ర పుణ్యక్షేత్రమైన నాగేపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో మారుతి తపోవనం ఏర్పాటు చేసినట్లు అప్పటి మంత్రి కాలువ శ్రీనివాసులు శిలాఫలకం వేసి ప్రారంభించిన ఆ వనం ఎక్కడ ఉందో ఎవరికీ అంతుచిక్కడం లేదని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు. ఈ వనం పేరుతో కాలవ, టీడీపీ నాయకులు రూ.10 లక్షలు మెక్కారన్నారు. దిగుజారుడు రాజకీయాలు చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వైఎస్సార్‌సీపీ నాయకులు హితవు పలికారు.

వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించండి


మాట్లాడుతున్న ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని ఆయన సోదరుడు వెన్నపూస సంజీవరెడ్డి గురువారం రాయదుర్గం పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. పట్టణంలోని ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డిని కలసి రవీంద్రారెడ్డి విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పను కలిసి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకాలు, వెన్నపూస రవీంద్రారెడ్డి మంచితనమే గెలుపునకు నాంది కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పొరాళ్ల శివ, దేశాయి చంద్రశేఖర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, అంజి పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

కుందుర్పి: వేసవిలో మోటర్లకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జ్ ఏఈ జయకృష్ణ, జెడ్పీటీసీ రాధాస్వామి తెలిపారు. వారు మాట్లాడుతూ మండలంలో మోటార్ల సంఖ్య పెగడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని, సమస్య పరిష్కారానికి గురువారం జిల్లా ట్రాన్స్‌కో అధికారులను సంప్రదించామన్నారు. వచ్చే సోమవారం నుంచి కళ్యాణదుర్గం నుంచి అదనంగా 11కేవీ లైన్ ఏర్పాటు చేసి మండలంలో వ్యవసాయ పంపు సెట్లకు 9 గంటల విద్యుత్ అందజేస్తామని జిల్లా అధికారులు హామీ ఇచ్చారన్నారు. అధికారులను కలసిన వారిలో మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, జెడ్పీ మాజీ సభ్యుడు రాజగోపాల్, కుందుర్పి సర్పంచ్ రామూర్తి ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

శ్రీవారికి నూలుపూజ


అలంకరణలో మల్లీశ్వరస్వామి

కంబదూరు: మండల కేంద్రంలోని మల్లీశ్వరస్వా మి ఆలయంలో శివరాత్రి పూజలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామికి నూలు పూజ చేపట్టారు. ఉదయ మే ఆలయంలోని పార్వ తి అమ్మవారికి అభిషే కం, అలంకరణ, అష్టోత్తరం, లలిత సహస్ర నామార్చన, కుంకుమార్చన తదితర పూజలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

పంటల నమోదు చేసుకుంటేనే లబ్ధి

కూడేరు: సాగు చేసిన పంటలను ఈ– క్రాప్ నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం, ఇన్సూరెన్స్ కంపెనీలు అందించే లబ్ధిని పొందడానికి అర్హులవుతారని వ్యవసాయ శాఖ కమిషనరేట్ ఏడీఏ మద్దిలేటి సూచించారు. గురువారం మండలంలోని కమ్మూరులో చేపట్టిన పంటల నమోదు కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. పంటల నమోదును పక్కాగా నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఏఓ నవత, ఏఈఓ శైలజ, వీఆర్వో, ఆర్బీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో 'పొలం బడి'

కూడేరు: మండలంలోని తిమ్మాపురంలో గురువారం ఏడీఏ వెంకటరాముడు ఆధ్వర్యంలో వేరుశనగ పంటలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. పంటకు తెగుళ్లు ఆశించకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు, రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించి, ఎక్కువ దిగుబడుల కోసం అనుసరించాల్సిన పద్ధతుల గురించి ఆయన రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఓ నవత, ఏఈఓ శైలజ, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

25 లోపు ఈ–క్రాప్ నమోదు చేయించుకోండి

కుందుర్పి: రబీ పంటలు సాగు చేసిన రైతులు ఈ నెల 25 లోపు ఈ–క్రాప్ నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి మహేష్ సూచించారు. గురువారం ఆయన ఎంపీఈఓలతో కలసి ఎనుములదొడ్డి గ్రామంలో వివిధ రకాల పంటలను ఈ–క్రాప్ నమోదు చేశారు. మండల వ్యాప్తంగా 15 గ్రామ సచివాలయాల పరిధిలో 2,540 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారని, ఇప్పటికే 2,250 ఎకరాల్లో పంట నమోదు పూర్తి చేశామన్నారు. మిగిలిన రైతులు ఈ నెల 25లోపు ఈ–క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో అరటి తోటల దగ్ధం

కళ్యాణదుర్గం: మండలంలోని బోరంపల్లికి చెందిన రైతులు లక్ష్మణ్, చాకలి గణేష్‌కు చెందిన అరటి తోటలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి దగ్ధమయ్యాయి. గురువారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంలో లక్ష్మన్నకు చెందిన తోట దగ్ధం కాగా రూ.80.000 నష్టం జరిగింది. గణేష్‌కు రూ.లక్షకుపైగా పంట నష్టం జరిగినట్లు ఫైర్ ఆఫీసర్లు తెలిపారు. అలాగే శెట్టూరు మండలంలోని చెర్లోపల్లికి చెందిన రామంజినమ్మకు చెందిన మామిడి తోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. రూ.50 వేలు నష్టం జరిగిందని బాధితురాలు వాపోయింది.

ఈవ్‌టీజింగ్ చట్టరీత్యా నేరం

శెట్టూరు: ఈవ్‌టీజింగ్ చట్టరీత్యా నేరమని ఎస్ఐ యువరాజ్ అన్నారు. గురువారం మండలంలోని బచ్చేహళ్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని, స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదన్నారు. బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలు గ్రామాల్లో జరిగితే పోలీసుల దృష్టికి తీసుకోరావాన్నారు. కార్యక్రమంలో పోలీసులు మధు, రేణుక, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

కుందుర్పి: మండల వ్యాప్తంగా ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీఓ నారాయణస్వామి, ఏపీఓ రామచంద్ర సూచించారు. గురువారం ఉపాధి పనుల నిర్వహణ, బిల్లుల చెల్లింపు తదితర అంశాలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 1,300 మంది కూలీలు పనుల్లో పాల్గొంటున్నారని, ఈ సంఖ్యను 2,000 పెంచాలన్నారు. గ్రామ సభల ద్వారా కూలీలను చైతన్య పరచాలన్నారు. కార్యక్రమంలో టీఏ శర్మాస్‌వలి, సిబ్బంది పాల్గొన్నారు.

హుండీల్లోని కానుకల లెక్కింపు

బెళుగుప్ప: మండలంలోని బూదిగుమ్మ క్షేత్రంలో ఉన్న ఆంజనే యస్వామి, పద్మావతి, వేంకటరమణస్వామి ఆలయాల శాశ్వత హుండీల్లోని కానుకల లెక్కింపు కార్యక్రమం గురువారం ఈఓ ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. దేవదాయశాఖ పర్యవేక్షణలో ఆలయ కమిటీ చైర్మన్లు తిమ్మారెడ్డి, ఈశ్వరమ్మ, సేవాకమిటీ సభ్యులు, రామసాగరం గ్రామపెద్దలు కలసి కానుకలను లెక్కించారు. ఆంజనేయస్వామి హుండీ నుంచి రూ. 1,20,050 నగదు, పద్మావతి, వేంకటరమణస్వామి ఆలయ హుండీ నుంచి రూ.21,974 నగదు వచ్చిందని ఈఓ తెలిపారు.

శ్రీశైలానికి తరలిన మాలధారులు

డి హీరేహాళ్ (రాయదుర్గం): డి హీరేహాళ్ మండలం గొడిశెల పల్లిలో శివమాలధారులు గురువారం ఇరుముడి ధరించి శ్రీశైలం మల్లన్న సన్నిధికి బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భారీ ఊరేగింపు చేపట్టి, అంతా మంచే జరగాలని వారికి దీవెనలు అందించారు. 40 రోజుల పాటు పుణ్యస్నానాలు ఆచరించి మహా శివరాత్రి పర్వదినం నాటికి మల్లన్న సన్నిధికి చేరేలా కార్యచరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాలధారుల బంధువులు గ్రామానికి పెద్దఎత్తున చేరుకోవడంతో జాతరను తలపించింది. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా చదవాలి


ఎస్సీ బాలికల వసతి గృహంలో భోజనం పరిశీలిస్తున్న జడ్జి

కళ్యాణదుర్గం: విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో ఉన్నతంగా చదవాలని కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ జడ్జి సుభహాన్ సూచించారు. గురవారం సాయంత్రం పట్టణంలోని ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజన వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. మోనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.